రిటైర్డ్ జడ్జి శ్రీహరి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న కేటీఆర్(ఇన్‌సెట్‌లో బండ శ్రీహరి)

మాజీ ఏజీ బీఎస్ ప్రసాద్‌కు పితృవియోగం

మాజీ మంత్రి కేటీఆర్ తదితరుల పరామర్శ

చిక్కడపల్లి, ఆగస్టు 12: మాజీ అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ తండ్రి, రిటైర్డ్ జడ్జి బండ శ్రీహరి (92) సోమవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆయన గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ బాగ్‌లింగంపల్లిలో శ్రీహరి భౌతిక దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ గ్రేటర్ అధ్యక్షుడు ఎంఎన్ శ్రీనివాస్‌రావు, యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, నాయకులు దామోదర్‌రెడ్డి, శంకర్ ముదిరాజ్, ముచ్చకుర్తి ప్రభాకర్, ఆర్ వివేక్, శ్రీధర్‌రెడ్డి, కల్యాణ్ నాయక్, ముదిగొండ మురళి, గోపీ, రాజు, టీవీ రాజు తదితరులు పాల్గొన్నారు. అంబర్‌పేట్ శ్మశాన వాటికిలో అంత్యక్రియలు జరిగాయి.

గురుకులాల్లో మృత్యుఘోష

మొదటిపేజీ తరువాయి...

సూచించారు. రాష్ట్రంలోని గురుకులాల పనితీరు, పరిశుభ్రతపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అనుభవం ఉన్న నాయకుడు, గతంలో గురుకులాల సెక్రటరీగా పనిచేసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో కమిటీ వేసి ప్రభుత్వానికి నిష్పక్షపాతంగా సూచనలతో నివేదిక సమర్పిస్తామని చెప్పారు. నాలుగైదు రోజుల్లో కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి 20 సంక్షేమ గురుకులాలను పరిశీలిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు చనిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకులంలో పాముకాటుతో చనిపోయిన ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్‌కు చెందిన అనిరుధ్ కుటుంబ సభ్యులను సోమవారం ఆయన పరామర్శించారు. కొడుకు మరణంతో విషాదంలో మునిగిన తల్లిదండ్రులు ప్రియాంక, కృష్ణారెడ్డిని కేటీఆర్ ఓదార్చి వివరాలు తెలుసుకున్నారు. రూ.50వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ ఎనిమిదినెలల్లో గరుకులాల్లో కలుషిత ఆహారం తిని 500 మంది వరకు దవాఖానల్లో చేరినట్టు తెలిపారు.

బొప్పాపూర్‌లో విద్యార్థి అనిరుధ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కేటీఆర్

భువననగిరి, సూర్యాపేటలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. వానకాలం అయినందున గురుకులాలను పరిశుభ్రంగా ఉంచాలని, పాములు, తేళ్లు రాకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పెట్టే భోజనంపై కలెక్టర్, వివిధ శాఖల అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. గురుకులాలను దత్తత తీసుకుంటే ఇలాంటి సమస్యలు తలెత్తవని ప్రభుత్వానికి సూచన చేశారు. విద్యార్థుల భవిష్యత్తు పట్ల రాజకీయాలు అసలే వద్దని, మనపిల్లలుగా చూసుకుంటూ వారి ప్రాణాలపై జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పిల్లలు బాగుండాలి, ప్రపంచంతో పోటీ పడాలన్న ఉద్దేశంతో కేసీఆర్ తెలంగాణ వ్యాప్తంగా వెయ్యి గురుకులాలు ఏర్పాటు చేసినట్టు గుర్తుచేశారు. గురుకులాలను ఇంటర్, డిగ్రీ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేశామని చెప్పారు. పిల్లలకు ఆహార విషయంలో భరోసా ఇచ్చామని, తాము సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండల శాఖ అధ్యక్షుడు వలస కృష్ణహరి, మార్కెట్ మాజీ అధ్యక్షుడు అందె సుభాష్, నాయకులు నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భీమేశ్ పాల్గొన్నారు.

లోకం పోకడ

సీఎం రహిత రాష్ట్రంలో మనం!

వానకాలం

	గరిష్ఠం	కనిష్ఠం
ఆదిలాబాద్	37.3°c	24.1°c
రంగారెడ్డి	35.2°c	22.3°c
మెదక్	34.2°c	23.0°c
ఖమ్మం	33.0°c	25.0°c
నిజామాబాద్	32.8°c	24.4°c
కరీంనగర్	32.0°c	26.0°c
మహబూబ్‌నగర్	32.0°c	23.2°c
వరంగల్	32.0°c	26.0°c
హైదరాబాద్	32.0°c	26.0°c
నల్లగొండ	30.0°c	24.0°c

సర్కారు బడిలో ఫుడ్ పాయిజన్

- 24 మంది విద్యార్థులకు అస్వస్థత
- 108 వాహనంలో ఖేడ్ దవాఖానకు తరలింపు
- కల్హేర్‌లోని బీబీపేట ప్రభుత్వ పాఠశాలలో ఘటన
- ప్రధానోపాధ్యాయుడు నర్సింగ్‌పై సస్పెన్షన్ వేటు

కల్హేర్, ఆగస్టు 12: కలుషిత ఆహారం తిని 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన సోమవారం సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం బీబీపేట ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది. బీబీపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 114 మంది విద్యార్థులకు 92 మంది విద్యార్థులు సోమవారం మధ్యాహ్న భోజనం చేశారు. తిన్న తర్వాత 2, 3 గంటల ప్రాంతంలో విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. వండిన కూర వాసన వచ్చిందని కొందరు విద్యార్థులు తెలిపారు. దీంతో ఆందోళన చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు 108 వాహనానికి సమాచారం ఇచ్చి అస్వస్థతకు గురైన 24 మంది విద్యార్థులను నారాయణఖేడ్ సర్కార్ దవాఖానకు తరలించారు. దవాఖానలో విద్యార్థులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఎంఈవో శంకర్ తెలిపారు. బీబీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ నర్సింగ్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించకుండానే విద్యార్థులకు వడ్డించారు. భోజనంలో వడ్డించిన గుడ్లు తినడంతో 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, అందుకు ఆయనపై సస్పెన్షన్ వేటు వేసినట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

నారాయణఖేడ్‌లోని సర్కార్ దవాఖానలో చికిత్స అందిస్తున్న వైద్యులు

విద్యార్థుల మరణాలు సర్కారు హత్యలే

పిల్లల కుటుంబాలకు న్యాయం చేయాలి.. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్

జగిత్యాల, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు, విద్యా సంస్థలు, వసతిగృహాల్లో చోటుచేసుకుంటున్న విద్యార్థుల మరణాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యలేనని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. జగిత్యాలలో సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు అస్తవ్యస్తంగా మారాయని, కేసీఆర్ పాలనలో ఆదర్శంగా నిలిచిన గురుకులాలు, కాంగ్రెస్ వచ్చిన ఏడు నెలల్లోనే మృత్యుకేంద్రాలుగా తయారయ్యాయని ధ్వజమెత్తారు. గురుకుల పాఠశాలల్లో 36 మంది విద్యార్థులు చనిపోవడం, దాదాపు 500 మంది అనారోగ్యం బారిన పడడం చూస్తే పరిస్థితి ఎంత భయంకరంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. విద్యార్థుల మరణాలపై ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారుల నుంచి ఎలాంటి స్పందనా లేకపోవడం, విద్యాకేంద్రాలను కనీసం ఒక్క ప్రజాప్రతినిధి, మంత్రి సందర్శించకపోవడం బాధాకరమని, విద్యార్థుల మరణాలకు రేవంత్ రెడ్డి సర్కారే కారణమని దుయ్యబట్టారు. నాసిరకం భోజనం పెట్టడంతో పిల్లలు తీవ్ర అస్వస్థతకు గురువుతున్నారని, హాస్టళ్లలో పాములు, ఎలుకలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గురుకుల విద్యావ్యవస్థను కాంగ్రెస్ సర్కారు ఉద్దేశ పూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. విద్యార్థుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించి, వారి కుటుంబాలకు న్యాయం చేయాలని, విద్యా వ్యవస్థను సంస్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రాణాపాయస్థితిలో దళిత విద్యార్థిని

గురుకుల బిల్డింగ్‌పై నుంచి జారిపడ్డ కార్తీక పక్కటెముకలు విరిగిపోయి పరిస్థితి విషమం

నిమ్స్‌లో చేర్పించి వదిలేసిన యాజమాన్యం

బిడ్డను కాపాడుకొనేందుకు తల్లి ఆరాటం

ప్రభుత్వ సాయం ఎదురుచూపులు

ములుగు, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ): ప్రమాదవశాత్తు గురుకులంలోని మూడో అంతస్థు నుంచి జారిపడిన దళిత విద్యార్థిని నిమ్స్‌లో ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నది. ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జంగాలపల్లికి చెందిన కొయ్యడ కార్తీకశ్రీ 9వ తరగతి చదువుతున్నది. ఈ నెల 9న గురుకులం భవనం మీదినుంచి ప్రమాదవశాత్తు పడిపోవటంతో పక్కటెములతో పాటు నడుము విరిగింది. విద్యార్థిని పడిపోవటాన్ని చూసి స్థానికులు చెప్పాకే గురుకుల యాజమాన్యం పొదల్లో పడిపోయిన కార్తీకను మొదట ములుగు దవాఖానకు, తర్వాత వరంగల్ ఎంజీఎంకు, అక్కడి నుంచి హనుమకొండలోని ఓ ప్రైవేటు దవాఖానకు సిబ్బంది తరలించారు. వైద్యానికి భారీగా ఖర్చవుతుందనటంతో మెరుగైన చికిత్సను సాకుగా చూపి హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించి వదిలేశారు. భర్త కొయ్యడ రాజు మృతితో ఒక్కగానొక్క బిడ్డను అల్లారుముద్దుగా పెంచుకుంటున్న సుమలతకు ఇప్పుడు ఏమి చేయాలో పాలుపోవటం లేదు. కూలిపనులు చేసుకొనే ఆమె చేతిలో చిల్లిగవ్వ లేక భోరున విలపిస్తున్నది. ప్రభుత్వం ఆందుకుంటేనే తన బిడ్డ ప్రాణాలు దక్కుతాయని, మంత్రి సీతక్క సాయం చేయాలని కోరుతున్నది. ప్రస్తుతం నిమ్స్ వైద్యులు విద్యార్థినికి ఆపరేషన్ చేయాలని సూచించగా బిల్లు ఎవరు చెల్లించాలనేది తేలలేదు. గురుకులంలో ఘటన జరిగినా, తమకేమీ సంబంధం లేదన్నట్టుగా సుమలతతో గురుకుల యాజమాన్యం లేఖ రాయించుకున్నట్టు ప్రచారమవుతున్నది. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని, ఆపరేషన్ చేస్తామని వైద్యులు తెలిపారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. విద్యార్థిని తల్లి నుంచి ఎలాంటి లేఖ రాయించుకోలేదని స్పష్టంచేశారు.

కేటీఆర్‌పై 'డ్రోన్' కేసు నిలిపివేత

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ
- దర్యాప్తు ఆపాలని పోలీసులకు ఆదేశం
- అభియోగాలు, సెక్షన్లకు పొంతనేదని ప్రశ్న
- ప్రతివాది, ఫిర్యాదుదారుకు నోటీసులు
- తర్వాతి విచారణ సెప్టెంబర్ 5కు వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 12, (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ బరాజ్‌ను సందర్శించిన సందర్భంగా అనుమతులేకుండా డ్రోన్ వినియోగించారంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మరో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలపై పోలీసులు నమోదు చేసిన కేసు దర్యాప్తును హైకోర్టు నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, బాల్కసుమన్‌పై మహదేవ్‌పూర్ పోలీసులు నమోదు చేసిన కేసు ప్రాథమిక ఆధారాలను పరిశీలిస్తే.. పోలీసులు మోపిన అభియోగాలకు నమోదు చేసిన సెక్షన్లకు పొంతనలేదని అభిప్రాయపడింది. అందువల్ల ఈ కేసులో తదుపరి చర్యలన్నింటిపై స్టే విధిస్తున్నట్టు సోమవారం ప్రకటించింది. అరెస్టు సహా ఇతర చర్య లేవీ తీసుకోరాదని స్పష్టంచేసింది. ఆరోపణలకు అనుగుణంగా అభియోగాలు లేవని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉన్నదని చెప్పింది. ప్రతివాదిగా ఉన్న ఫిర్యాదుదారు మేడిగడ్డ బరాజ్ సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వలి షేక్ తమ వాదనలతో కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణను జస్టిస్ కే లక్ష్మణ్ సెప్టెంబర్ 5కు వాయిదా వేశారు.

బీఆర్ఎస్ నేతలను కేసుల్లో ఇరికించే యత్నం

కేటీఆర్ జూలై 26న గండ్ర వెంకటరమణారెడ్డి, బాల్కసుమన్, ఇతర పార్టీ నేతలతో మేడిగడ్డ బరాజ్‌ను సందర్శించారు. అనుమతిలేకుండా డ్రోన్

ద్వారా బరాజ్ స్థితిగతులను చిత్రీకరించారని ఆరోపిస్తూ జూలై 29న మహదేవపూర్ పోలీసులకు సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వలి షేక్ ఫిర్యాదు చేశారు. పిటిషనర్ తరపున న్యాయవాది టీవీ రమణారావు వాదనలు వినిపిస్తూ, మేడిగడ్డ రిజర్వాయర్‌లో నీటిని నిల్వచేసి ఎత్తిపోతలు చేయక యాసంగి సాగుకు తీవ్ర సమస్యగా మారిందని తెలిపారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక చర్యలను ప్రజలకు వివరించాలనే పిటిషనర్లు మేడిగడ్డ సందర్శించారని వివరించారు. డ్రోన్ కెమెరాతో చిత్రీకరించడం వల్ల మేడిగడ్డకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందంటూ పోలీసులు ఆరోపణలు దారుణంగా ఉన్నాయని చెప్పారు.

8 నెలల్లోనే ఎందుకీ వ్యవసాయ విధ్వంసం?

- తగ్గిన సాగు రైతుకు ప్రమాద సంకేతం
- కాంగ్రెస్ పాలనలో రైతుకు భరోసా లేదు
- అస్తవ్యస్థ విధానాలతోనే దయనీయ స్థితి
- సాగు విస్తీర్ణం తగ్గడంపై కేటీఆర్ ఆందోళన

హైదరాబాద్, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో ఈ ఏడాది 15.30 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం తగ్గడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలోనే వ్యవసాయానికి ఎందుకింత గడ్డుకాలమని 'ఎక్స్'లో ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల పాలన సాగుకు స్వర్ణయుగమైతే, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సాగు విస్తీర్ణం ఒక్కసారిగా ఎందుకు పడిపోయిందని నిలదీశారు. ఒక్క ఏడాదిలోనే 15.30 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గటం ఆగమైతున్న తెలంగాణ రైతు బతుకుకు తొలి ప్రమాద సంకేతమని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంలో దేశానికే అన్నపూర్ణగా ఎదిగిన తెలంగాణలో 8 నెలల్లోనే ఎందుకింత వ్యవసాయ సంక్షోభం ఏర్పడిందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల కారణంగానే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. సీఎం మాటలు కోటలు దాటుతున్నా చేతలు మాత్రం సచివాలయం గేటు దాటడం లేదని మండిపడ్డారు. 'కాళేశ్వరం ప్రాజెక్టును వాడుకొనే విజన్ లేదు. రిజర్వాయర్లు నింపే ప్రణాళిక లేదు. చెరువులకు నీళ్లు మళ్లించే తెలివి లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే.. కాంగ్రెస్ పాలనలో రైతు బతుకుకు భరోసానే లేదు' అని పేర్కొన్నారు. నిన్న వ్యవసాయానికి కరెంట్ కట్ చేశారు. నేడు రుణమాఫీలో రైతుల సంఖ్య కట్ చేశారు. సాగయ్యే భూమి విస్తీర్ణాన్ని కూడా కట్ చేసే పరిస్థితి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ అని మభ్యపెట్టి.. పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టడం వల్లే రైతులకు ఈ అవస్థ ఏర్పడిందని ఆరోపించారు.

కార్మికుల పీఎఫ్.. కాంట్రాక్టర్ జేబుల్లోకి?

- సింగరేణిలో పీఎఫ్ కుంభకోణం
- కాంట్రాక్టు కార్మికుల పీఎఫ్ ఎగవేత
- ప్రసాద్ సుశీ హైటెక్ మాయాజాలం
- 15 కోట్ల మేర కార్మికుల పీఎఫ్ మాయం
- కొత్తగూడెం జీఎంఆర్‌లోనూ ఇదే తంతు
- పరోక్షంగా సహకరిస్తున్న అధికారులు
- 17 ఓసీపీల్లో విచారిస్తే వందల కోట్ల అక్రమాలు బయటపడే చాన్స్

మంచిర్యాల, ఆగస్టు 12(నమస్తే తెలంగాణ ప్రతినిధి): సింగరేణి సంస్థలో జరిగిన పీఎఫ్ కుంభకోణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సంస్థ ఇచ్చిన కాంట్రాక్ట్(వర్క్ ఆర్డర్)ను పట్టించుకోకుండా ప్రసాద్ సుశీ హైటెక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల ప్రావిడెంట్ ఫండ్‌ను కొట్టేసింది. నిబంధనల ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుడికి కూడా సీఎంపీఎఫ్ (కోల్‌మైన్స్ ప్రావిడెంట్‌ఫండ్) చెల్లించాలి. కార్మికుడి వేతనంలోని 19 శాతాన్ని కంపెనీ జమస్తే, మరో 19 శాతాన్ని కార్మికుడి వేతనం నుంచి కట్ చేసి ఈపీఎఫ్‌గా చెల్లించాలి. సుశీ కంపెనీ మాత్రం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఓసీపీ (ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు)లో తమ వద్ద పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల్లో గరిష్టంగా 40 శాతం మందికి మాత్రమే పీఎఫ్ చెల్లించి మిగతా వారికి రూపాయి కూడా చెల్లించలేదు. ఈ రకంగా 11కోట్లపైనే కంపెనీ నొక్కేసినట్టు ప్రాథమికంగా తేలింది. ఇదే కంపెనీ ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సత్తుపల్లిలోని జీవీఆర్ ఓసీపీలోనూ కాంట్రాక్ట్ సంస్థగా ఉంది. శ్రీరాంపూర్ తరహాలోనే పీఎఫ్ అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలున్నాయి.

ఏడేండ్లుగా పీఎఫ్ చెల్లింపులు నిల్

సింగరేణి సంస్థ 2016 జూన్‌లో శ్రీరాంపూర్ ఓసీపీలో మట్టి తవ్వకాల పనులకు ప్రసాద్ సుశీ హైటెక్ కంపెనీకి 72 నెలల కాలానికి వర్క్ ఆర్డర్



OFFICE OF THE REGIONAL COMMISSIONER
COAL MINES PROVIDENT FUND ORGANISATION, GODAVARIKHANI
Fax :08728-235555, Phone : 08728-235525, E-mail:- godavarikhani@coalfa.gov.
Shri Sree Hari, Jud. R. Judge,
Hitkarini Complex, I.K Colony, Near Bus Stand,
Godavarikhani, Dist. Peddapalli-505 209
Telangana State
CPF/GDK(I)/Misc/Cond/CIR/2353 /37 DATED:13.01.2021
To,
The Director(P &AP)
S. C. C. L. Corporate Office,
Dist: Bhadradri-Kothagudem- 507 101.
UNDATED mail
Sub:- Coverage of Contract workers under CMPF Scheme.
Ref:- This office letter no.4131 Dated 11.12.2020
your office letter no. CMPF/EMP/CC/006/138 Dated 15.12.2020
Sir,
I acknowledge receipt of your letter referring that SCCL is complying with the provisions of CMPF Scheme to non-and no single violation is being committed in all respect. I appreciate that SCCL is sensitive towards implementation of CMPF Scheme on Contractor Workers in compliance with the decision of the 172nd Meeting of BOT.
It appears that 172nd BOT decision agenda item no. III (Sr. No. iv) has been interpreted erroneously at your end/ SCCL. The extract of the Para is reproduced below:-
"Board instructed Coal companies to extend coverage of Contractor Worker either to CMPFO or to EPF as per Scheme. All newly recruited Contract Worker will covered in EPF scheme must be covered under CMPF Scheme."
From the above, it is clear that
(A)- All contractor workers working under SCCL— has neither covered under CMPF nor under EPF must be covered under CMPF EXCLUSIVELY.
It is estimated around 6-10 thousand Contractor Workers are neither covered under EPF nor under CMPF. Sample cases of DIP Open Cast Project is enclosed where the Contractor has not covered more than 60% of his workers 1432 out of 2135 either under CMPF or EPF.
Besides the Contractor is paying less @ RS. 350/- instead of Rs. 425/- as indicated in your letter Para No. 2.
(B)- Where, before a Contractor engages its workers to SCCL, they cannot use the date of employment, (but covered under EPF) must be covered under CMPF.
While you letter dated: 15.12.2020, gives blanket liberty to the Contractor to cover his workers under EPFO. This is against 172nd BOT decision. Besides, it is violation of CMPF Act as well. Kindly arrange to modify your NIT accordingly— in compliance to the BOT decision as aforesaid.
2. This office has been receiving frequent complaints including DHARNAS on Contractor Workers they are not covered under neither EPF scheme, leave alone CMPF. Sample Cases of one were enclosed for immediate action.
In view of above, I again request you to ensure urgent Rectifying action so that sixty-percent contractor workers are covered under EPF— in compliance with the decision of the 172nd Meeting of BOT.
Action taken on your end may kindly be intimated to this office.
Encl. As above
Yours faithfully
(A. K. AGARWAL)
ADDITIONAL COMMISSIONER

కార్మికులందరికీ పీఎఫ్ చెల్లించాల్సిందేనంటూ సింగరేణి డైరెక్టర్ రాసిన లేఖ

ఇచ్చింది. ఆ తర్వాత మరో ఏడాది పొడిగించింది. మొత్తంగా 84 నెలలు శ్రీరాంపూర్ ఓసీపీలో మట్టి తవ్వకాలు జరిపింది. ఇందుకోసం దాదాపు 1000 మంది కార్మికులను తీసుకుంది. అయితే, డిసెంబర్ 2021లో డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ (డీజీఎంఎస్)కు ఇచ్చిన వార్షిక నివేదికలో 924 మంది కార్మికులు తమ సంస్థలో పనిచేస్తున్నట్టు పేర్కొన్నది. ఆ ఏడాది మొత్తంలో ఒక నెలలో 490 మందికి మాత్రమే పీఎఫ్ జమచేసింది. కొన్ని నెలల్లో మాత్రం ఒకరిద్దరికి జమచేసింది.

గతంలోనే వెలుగులోకి..

శ్రీరాంపూర్ ఓసీపీలో కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై సామాజిక కార్యకర్త నహీం పాషా ప్రధానమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. కంపెనీలో 900 మంది పని చేస్తుంటే తక్కువ మందికి పీఎఫ్ కడుతున్నారంటూ లెక్కలతో బయటపెట్టారు. పీఎంవో నుంచి ఆ ఫిర్యాదు ఫిర్యాదు పశ్చిమబెంగాల్ ధన్‌బాగ్‌లోని సీఎంపీఎఫ్ ప్రధాన కార్యాలయానికి ఫార్వర్డ్ చేశారు. అక్కడి నుంచి గోదావరిఖని రీజినల్ ఆఫీస్‌కు పంపించారు. ఇక్కడున్న సీఎంఫీఎఫ్ రీజినల్ కమిషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్‌తో గోదావరిఖని రీజియన్ పరిధిలోకి వచ్చే (మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్, ఆర్టీ-1, ఆర్జీ-2, ఆర్టీ-3, భూపాలపల్లి) అన్ని ఓసీపీల్లో వెరిఫికేషన్ చేయించారు. ఈ క్రమంలో సుశీ కంపెనీ శ్రీరాంపూర్ ఓసీపీలో కార్మికులకు చేస్తున్న మోసాన్ని గుర్తించారు. డీజీఎంఎస్‌కు ఇచ్చిన వార్షిక నివేదికలో 924 మంది పని చేస్తున్నారని చెప్పిన సుశీ కంపెనీ విచారణకు వచ్చిన అధికారిని తప్పుదోవ పట్టించినట్టు తెలిసింది. అయినా ఎంక్వైరీలో శ్రీరాంపూర్ ఓసీపీలో 715 మంది పని చేస్తుంటే, 280 మందికే పీఎఫ్ జమచేస్తున్నారని, మిగిలిన వారికి పీఎఫ్ ఇవ్వడం లేదని తేలింది. నిబంధనల ప్రకారం అందరికీ పీఎఫ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి డైరెక్టర్ పాకు సీఎంపీఎఫ్ కమిషనర్ లెటర్ రాశారు. 2021 జనవరిలో ఈ లెటర్ రాస్తే సింగరేణి సంస్థ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

ఇదీ లెక్క..

సింగరేణిలో 2016 లో సుశీ కంపెనీ కాంట్రాక్ట్ తీసుకునే నాటికి ప్రతి ఒక్క కార్మికుడికి జీతం రూ.15 వేలుగా ఉంది. నిబంధనల ప్రకారం ఒక్కో కార్మికుడికి నెలకు రూ. 2,850 సీఎంపీఎఫ్ జమకావాలి. కంపెనీ మాత్రం తమ వద్ద పనిచేస్తున్న 924 మందిలో 400 మందికి మాత్రమే పీఎఫ్ చెల్లించి మిగతా వారికి అసలు చెల్లించనే లేదని తేలింది. చెల్లించని మొత్తం నెలకు రూ. 14,25,000 అవుతుంది. ఈ లెక్కన 80 నెలల కాలానికి అది రూ. 11.4 కోట్లు అవుతుంది. ఇదే కంపెనీ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆధ్వర్యంలో ఉన్న జీవీఆర్ ఓసీపీలో 2018 నుంచి 770 మంది పనిచేస్తున్నారు. కంపెనీ మాత్రం 440 మందికే పీఎఫ్ చెల్లిస్తున్నట్టు తెలిసింది. ఇక్కడ కూడా దాదాపు రూ. 5 కోట్ల మేర పీఎఫ్ ఎగ్గొట్టినట్టు తేలింది. ఈ మొత్తం సుశీ కంపెనీ ఖాతాల్లోకి వెళ్లినట్టు సమాచారం.

ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు

కాంట్రాక్ట్ కార్మికులకు పీఎఫ్ జమ చేయడంలో జరుగుతున్న అన్యాయంపై నాలుగేండ్లుగా పోరాడుతున్నా. సీఎంఫీఎస్, ఈపీఎఫ్ కమిషనర్లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. సింగరేణి సంస్థ ఇచ్చిన వర్క్ ఆర్డర్ నిబంధనలు ఉల్లంఘించిన కాంట్రాక్టర్ సుశీ హైటెక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి. కార్మికులకు న్యాయంగా రావాల్సిన ఈపీఎఫ్ డబ్బులు మిగుల్చుకోవడం హేయమైన చర్య. సదరు కంపెనీపై నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసి కార్మికుల సొమ్ము మొత్తాన్ని రికవరీ చేయాలి. ఇందుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన సింగరేణి అధికారులపై చర్యలు తీసుకోవాలి.

- నహీం పాషా, సామాజిక కార్యకర్త

కంపెనీ కోట్ చేసిన దానికంటే తక్కువకే టెండర్లు

ఓసీపీలకు సంబంధించి ప్రైవేటు సంస్థలకు కాంట్రాక్ట్ అప్పగించేప్పుడు కార్మికుల జీతాలు, సంక్షేమ చర్యలు, సీఎంఫీఎఫ్, బోనస్, వాడే మిషనరీ, వాహనాలు ఇలా అన్నింటినీ పరిగణలోకి తీసుకుని సింగరేణి ఒక ఫార్ములా కోట్ చేస్తుంది. దానినే ప్రైజ్ వ్యాల్యుయేషన్ ఫార్ములా అంటారు. ఆ ఫార్ములా ప్రకారం ఒక ఎస్టిమేషన్ సిద్ధం చేసి సింగరేణి కంపెనీ బిడ్డింగ్‌లను ఆహ్వానిస్తున్నది. అయితే, కంపెనీ బిడ్డింగ్ పిలిచిన మొత్తానికంటే తక్కువ మొత్తానికి కోట్ చేసిన సంస్థలు కాంట్రాక్ట్ దక్కించుకోవడం గమనార్హం. ఉదాహరణకు.. ఓసీపీలో ఒక క్యూబిక్ మీటర్ మట్టి తవ్వడానికి రూ.100 ఖర్చు అవుతుందని కంపెనీ నిర్ణయిస్తే, కాంట